అయూబ్ తర్వాతివారు వివేకంతో వర్తించగలరా?

# పాక్ ప్రభుత్వ ఆరాధ్యదైవం ఇండియామీద విద్వేషమే!

అయూబ్ ఖాన్! పెండలకడనే మేల్కొనివుంటే, ఎన్నో గృహదహనాలు, కాల్పులు, హత్యలు తప్పిపోయేవి! నీకంటె ముందు రాజ్యమేలినవారికి వివేకంలేకనే నీవు రావడం జరిగింది. ఆర్మీలో ఆరితేరిన వాడవుగనక పాక్‌సీమనంతా ఒక పెద్ద ఆర్మీగా పరిగణించి, దానిని పాలించినావు. కొంతవరకు మేలే చేసినావు అంతట అందర్నీ పిలిచి 'ఇప్పుడేంచేస్తాం?' అని అడిగివుంటే ఎంతో బాగావుండేది.



ప్రతిపక్షాలకు లొంగిపోయిన పాక్ నియంత

అందువలన ఆర్థికంగా నీరాజ్యంవలన కలిగిన లాభంకంటె, రాజకీయంగా మధ్య తరగతిలో కలిగిన అసంతృప్తి అధికమైనది. దాని ఫలితాన్ని నీవనుభవిస్తున్నావు. బ్రిటిష్‌వారు అఖండభారతంలో మసరి పాలన ప్రవేశపెట్టినామని గర్వంగా ప్రకటిస్తే, స్వపరిపాలన ముఖ్యంఅని మన మంతా సమాధానం చెప్పినాము. అందు కోసంగా, దేశాన్ని ముక్కలు చేసు కున్నాము. అందులో ఒకముక్క నీపాల బడినది. రెండవముక్కలో నీకంటె ఎక్కు వగా సాధించేదిలేదుగాని, 'ఆర్మీకాదు దేశమంటే- అనేక రకాలైన ప్రజలు, వారి పక్షాలు, అభిమానాలు, దురభిమానాలు, మంచిచెడ్డలు' అని ఆ ముక్కలోని పాల కులు గ్రహించారు. అందువలన మార్పుకు అవకాశం వున్నది. కావున 'ఇందిరాగాంధి పోతేగాని వల్లకాము' అనేశబ్దం ఆ ముక్కలో ఎక్కడా వినిపించదు.

నీవు మార్పుకు అవకాశం ఇవ్వలేదు. నీ ముక్కలోని మైనారిటీలకు రక్షణ నివ్వ లేకపోయినావు. ఇస్లాంవంటి పాశ్చాత్యేతర ధర్మాన్ని అవలంబిస్తున్నట్లు నీరాజ్యం ప్రక టించిందేగాని, మైనారిటీలకు ఆ వాసన ఎక్కడా కన్పించలేదు. ఆ తర్వాత మిగిలిన వారిలో ఈర్ష్యలు పెరిగినవి. పదవికోసం పెనుగులాట ఎక్కువైనది. తూర్పు-పడమరలు ఎన్నటికీ ఏకం కానేలేదు. రాజకీయంగా చేసినమడి నామమాత్రంగా వున్నది.

మతం, ధర్మం చాలా గొప్పవి. వ్యక్తి గతంగా వాటిని అవలంబించుకోవడం ఉత్తమం. అట్టి వ్యక్తులు కొన్ని సమాజాలను సాంఘికంగా స్థాపించుకుని తరించడానికి యత్నం చేయవచ్చును. కాని పబ్లిక్ వ్యవ హారాలలోకి వాటిని తేరాదు. తెల్పాపుసో, షుంకు అబ్దుల్ రహమాన్‌వలె నహనంతో, ఔదార్యంతో వర్తించవలసివుంటివి. (ఇటీవల ఆ తుంకు గర్జించింది కొందరు భార తీయుల వైఖరిపైగాని మరొక మతంమీద గాదు!)

అధిగార పాపుగదేశంపై కత్తిగడితివి! అటుపైన యుద్ధమే చేస్తివి! దాని ఫలితం తేలిన మర్నాడే నిన్ను దించక, దేశం

—తరువ 10 వ పేజీలో

వారం వారం

లోకవృత్తం
లోక సంచారి

## ఏమిటీ ఘోరం? కమ్యూనిజం సాధించినదిదేనా? కొత్తమానవుడు ఇట్లే సృష్టింప బడతాడా?


ఈ ప్రపంచానికి భయం ముఖ్యంగా రెండు గొప్పరాజ్యాలవలన! అందులో ఒకటి రష్యా. ఆ దేశంలో ...

—తరువ 10 వ పేజీలో

మొదటి 4 లేక 5 సంవత్సరాలు పసిపిల్లల అభివృద్ధి విషయంలో చాలా ముఖ్యమైనవని డాక్టర్లు చెబుతారు. తల్లి ఆరోగ్యం విషయంలోకూడా, ఒక కాన్పుకూ, మరో కాన్పుకూ మధ్య కనీసం 3 లేక 4 సంవత్సరాల గడువుండాలి.

సులభమైన, సురక్షితమైన గర్భనిరోధక పద్ధతులెన్నో నేడు ప్రచారంలో వున్నాయి. ఇప్పుడు మీకు పిల్లలు కలగటం ఘటనకాదు. అది మీ అభీష్టమే.

ఉచిత సలహాలకు, సహాయానికి మీకు దగ్గరలోనున్న కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని సంప్రదించండి.



# మనలను రక్షించగలిగేది అధిక దిగుబడి రకాలే!

## ఏ విదేశీక్షేత్రానికి తీసిపోనిది బాలకృష్ణారెడ్డిగారి వ్యవసాయక్షేత్రం

### జాయింట్ డైరెక్టరు శ్రీ ఆదేనీ ఉద్ఘాటన: అభ్యుదయ రైతుసంఘం మూడవ సదస్సు

జిల్లా అభ్యుదయ రైతుసంఘం విద్యానగర్‌లో (వాకాడు) 23 తేది ఏర్పాటు చేసిన రెండవసదస్సు ఒకదృష్టితో చాల విజయవంతమని చెప్పదగివుంది. అధిక దిగుబడినిచ్చే వరిరకాలనుగూర్చి ఏర్పాటు చేసిన సదస్సు ఇది. వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టరు శ్రీ ఖాసిం ఆదేని, వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనా శాఖ డైరెక్టరు శ్రీ సిహెచ్. కృష్ణమూర్తిగారలు వుపన్యాసకులుగాను; కలెక్టరు శ్రీ శంకరన్ అధ్యక్షులుగాను ఆహ్వానింపబడిన సదస్సు యిది. కాని కృష్ణమూర్తిగారూ రాలేదు; కలెక్టరుగారూ రాలేదు. ఒక్క జాయింటు డైరెక్టరుగారుమాత్రం వచ్చారు. అందువల్లే 'హై ఈల్డింగ్ వెరైటీస్'ను గూర్చి క్రొత్త విషయాలు అంతగా తెలిసికొనే అవకాశం లేకపోయిందనిపించింది నాబోంట్లకు. అంటే సదస్సు ఏర్పాటుచేసిన వుద్దేశ్యం సగంమాత్రమే నెరవేరిందనిపించింది. కృష్ణమూర్తిగారు వచ్చివుంటే లక్ష్యం పూర్తిగా నెరవేరివుండేది.

ఒక దృష్టితో విజయవంతమైనదం చెప్పకతప్పదు. శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారి వ్యవసాయక్షేత్రాలు- జాయింటు



డైరెక్టరుగారు చెప్పినట్లు- ప్రదర్శన క్షేత్రాలే. అంటే Demonstration Farms అన్నమాట. అక్కడలేని అధిక దిగుబడినిచ్చే వరిరకాలుకాని, వాణిజ్యపైర్లుకాని, ఫలవృక్షాలుకాని ఇంకెక్కడాలేవు. ఇన్నిరకాలు ఒకచోట, ఒకే క్షేత్రంలో వుండడం అరుదు. అన్నిటికీమించి, గవర్నమెంటు ఫారంకూడా వుండనంతగా తీర్చిదిద్దబడిన క్షేత్రం ఇది. ఆదర్శప్రాయమైన ఈ క్షేత్రాల్ని, వివిధరకాల పైర్లను, వారి కృషిని చూచి, తెలిసికొని వుత్తేజాన్నిపొందే అవకాశం సదస్సుకు వచ్చిన రైతులకు కలిగింది. ఈ దృష్టితో చూచినప్పుడు మాత్రం ఈ సదస్సు విజయవంతమని చెప్పవలసి వుంటుంది.

ఇట్లాంటి సదస్సుల్లో నిపుణుల వుపన్యాసాలేకాక, రైతులు తమ తమ అనుభవాలను వివరించడంకూడా ముఖ్యమైన అంశంగా వుండాలి. ఒకరోజులోనే ఒకపూట నిపుణుల వుపన్యాసాలు, భోజనానంతరం రైతుల వుపన్యాసాలు వుండడం బాగుంటుంది. ఒకే సారి ఒక రాజకీయ సభలాగా వుపన్యాసాలతో రైతులను భోరెత్తిస్తే లాభంలేదు. విజ్ఞానాత్మకమైన వుపన్యాసాలు, ప్రయోజనకరమైన చర్చలు తాపీగా జరగడం మంచిది. మూడో సభ

—తరువ 8 వ పేజీలో




భారత దేశ రైతు సోదరులారా!

హిందుస్తాన్ స్టీల్ అందించే

# సోనా

ఎరువు

(కాల్షియం అమోనియం నైట్రేట్—25%N)

రెండువిధాల పనిచేసే ఈ ఎరువు వాడండి. వాడి పుష్కలంగా పంటలు పండించుకోండి.

సోనా లో మొక్కలకు ముఖ్యంగా కావలసిన రెండు రకాల ఆహారం ఉంది. సత్తువ నిచ్చే నత్రజనితోపాటు కాల్షియం వున్నందున, తక్కువ వాడినా మొక్క ఆరోగ్యంగా బాగా ఎదుగుతుంది.

సోనా లోని నత్రజని వల్ల మొక్క తిరుగా, త్వరగా పెరుగుతుంది. తరచూవాడితే స్వతస్సిద్ధమైన భూసారాన్ని వృద్ధిచేస్తుంది.

సోనా అన్నిరకాల భూములకు మంచిదే. చవిటి భూములకు శ్రేష్టమైనది. ఎందుకంటే దీనిలోని కాల్షియం చవిటిసారను విరిచి, భూసారమును వృద్ధిచేస్తుంది.

సోనా ఎరువు వరి, చెరుకు, పసుపు, మిరప, వేరుశెనగ, పుగాకు, పత్తి జొన్న మొక్కజొన్న మొదలగు పంటలకు, మరియు కాఫీ కాయగూరలకు, పళ్ళతోటలకు పెట్టింది పేరు.

సోనా ఎరువును నిల్వ చేయుటకు, రవాణా చేయుటకు ఖర్చుతక్కువే. తేమ, నీరు, తగిలినా చెక్కు చెదరకుండేలా పాలిథిన్ సంచుల్లో ప్యాక్ చేయబడినది.

సోనా నిరపాయమైనది. వాడేటప్పుడు, నిల్వచేసేటప్పుడు ప్రత్యేక రక్షణ అక్కరలేదు.

గుర్తుంచుకోండి: రెండు విధాల పనిచేసే సోనా— ధర తరకం ఎరువులలో కల్లా చాలా తక్కువే.

సోనా—పైర్లు ఏపుగా పెరుగుటకు మంచి శక్తివంతమైన ఎరువు.

పూర్తి వివరాలకు వ్రాయండి: సేల్స్ మేనేజర్ ఫెర్టిలైజర్స్ & కెమికల్స్ డివిజన్.

HINDUSTAN STEEL LIMITED HSL

హిందుస్తాన్ స్టీల్ లిమిటెడ్ 4, ఫెయిర్లీ ప్లేస్. కలకత్తా-1

hsn-HS-3 A/69 TEL


## జిల్లాలో తొలి చక్కెర ఫ్యాక్టరీ

నెల్లూరుజిల్లాలో మొట్టమొదటి చక్కెర ఫ్యాక్టరీని స్థాపించిన కీర్తి శ్రీ గునపాటి రామచంద్రారెడ్డికి దక్కింది.

నెల్లూరుకు ఏడెనిమిదిమైళ్ల దూరంలో ఇందుకూరుపేట రోడ్డులో దేవిన్‌పేటవద్ద కట్టిన శ్రీనివాస సుగర్‌మిల్ ప్రారంభోత్సవాలు గిరంభోత్సవాలు లేకుండా, నిరాడంబరంగా, గుట్టుచప్పుడుగా 2 తేది పని ప్రారంభించింది. దీని కెపాసిటీ రోజుకు 65 టన్నులట. ఇప్పుడు 50 టన్నుల చెరకును 'క్రష్' చేస్తున్నది. 50 టన్నుల చెరకుతో 25 బస్తాల చక్కెర వుత్పత్తి జరుగుతున్నదట. ఇప్పటికి సుమారు 200 బస్తాల చక్కెర వుత్పత్తి జరిగినట్లుంది. టన్ను చెరకు ఈ ఫ్యాక్టరీవాళ్లు రూ 90 లకు కొంటున్నారు. ఈ ధరతోనే చెరకువేసిన రైతుకు ఎకరాకు మూడువేలరూపాయల నికరాదాయం వస్తుందని ఒకరైతు చెప్పారు.

ఈ ఫ్యాక్టరీ రామచంద్రారెడ్డిగారికే కాదు, చుట్టుప్రక్క రైతాంగానికికూడా లాభకారి. జిల్లాలో మొదటి చక్కెర వుత్పత్తిదారైన శ్రీ రామచంద్రారెడ్డిని అభినందిస్తున్నాము.

